అక్రమాస్తులు కాపాడుకోడానికే కాంగ్రెస్‌లోకి..

- రాజకీయ భవిష్యత్ కోసమే ఎమ్మెల్యేలు చేరుతున్నారు
- గంగారెడ్డి హత్యపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలి
- టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్

మాట్లాడుతున్న మధుయాష్కీ, పక్కన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్.

జగిత్యాల రూరల్, అక్టోబర్ 26 : అక్రమాస్తులు కాపాడుకోవడానికి, రాజకీయ భవిష్యత్ కోసమే ఇతర పార్టీల ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ విమర్శించారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అనుచరుడు జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మారు గంగారెడ్డి (58) ఇటీవల దారుణ హత్యకు గురికాగా, శనివారం ఆయన భార్య లక్ష్మి, ఇద్దరు కూతుళ్లను పరామర్శించారు. అంతకు ముందు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్‌తో కలిసి గంగారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మధుయాష్కీ మాట్లాడుతూ, పార్టీలో కొత్తగా చేరిన వారి అనుచరులకు నామినేటెడ్ పోస్టులు ఇస్తామని, ఏం హామీ ఇవ్వలేదన్నారు. జగిత్యాల పోలీసుల నిర్లక్ష్యంతోనే గంగారెడ్డి హత్య జరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వ్యక్తి గంగారెడ్డి అని, తన ప్రాణానికి హాని ఉందని చెప్పినా జగిత్యాల రూరల్ పోలీసులు ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండి, కాంగ్రెస్ నాయకులు హత్యకు గురికావడం బాధాకరమన్నారు. ఎవరి ప్రోద్బలం, ఎవరి అండతో పోలీసులు ఇలా ఎందుకు వ్యవహరిస్తున్నారో తెలియాలన్నారు. నిష్పక్షపాతంగా గం గారెడ్డి హత్యపై విచారణ చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకుని కాపాడుకోవాల్సినవసరం తమపై ఉందన్నారు. 2014లో ఉమ్మడి జిల్లా నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి జీవన్‌రెడ్డి ఒక్కరే గెలిచారని, ఎన్ని ప్రలోభాలు పెట్టినా ఆయన పార్టీ మారలేదని గుర్తు చేశారు.

ఫిరాయింపులతో కేడర్ ఆత్మస్థైర్యం కోల్పోయింది : ఎమ్మెల్సీ

ఫిరాయింపులతో కాంగ్రెస్ కేడర్ అంతా ఆత్మస్థైర్యం కోల్పోయిందని, తమ ప్రత్యర్థులు రెచ్చిపోయారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వాపోయారు. తన కుటుంబ సభ్యుడు గంగారెడ్డి కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. హత్యలో పోలీసుల నిర్లక్ష్యం ఉందని, గంగారెడ్డిని వాట్సాప్‌లో బెదిరించినా జగిత్యాల పోలీసులు పట్టించుకోలేదని, 100 డయల్‌కు ఫోన్ చేసినా రెస్పాన్స్ రాలేదని ఆరోపించారు. దసరా రోజున డీజేలు పగులగొట్టినా పట్టించుకోలేదని, కుట్రలు, వాస్తవాలను వెలికితీయకుండానే పాతకక్షలు అని పోలీసులు చెబుతున్నారన్నారు. ఒక నేరస్థుడు పోలీస్ స్టేషన్‌లో రీల్స్ చేసినా పోలీసులు ఏం చేస్తున్నారో ఉన్నతాధికారులు చెప్పాలని నిలదీశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జున్నురాజేందర్, గర్వందుల నరేశ్ గౌడ్, స్వామిరెడ్డి, గాజంగి నంద య్య, రమేశ్‌బాబు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి, శోభారాణి పాల్గొన్నారు.

పోలీసులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

- ఎస్పీ అశోక్ కుమార్
- పోలీస్ ప్రధాన కార్యాలయంలో మెడికవర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల కలెక్టరేట్, అక్టోబర్ 26 : నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వర్తించే పోలీసు అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్య పరిరక్షణపై జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ అశోక్‌కుమార్ సూచించారు. కరీంనగర్‌కు చెందిన మెడికవర్ దవాఖాన సిబ్బంది జిల్లా కేంద్రంలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని ఎస్పీ అశోక్ కుమార్ ప్రారంభించి, మాట్లాడారు. వైద్య శిబిరం నిర్వహించిన మెడికవర్ వైద్యులకు ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. వైద్యులు 300 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి వైద్య పరీక్షలు చేసి, సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీంరావు, డీఎస్పీలు రవీంద్రకుమార్, రఘుచందర్, ఉమా మహేశ్వర్‌రావు, వైద్యులు నాగరాజు, వేణుగోపాల్, దిలీప్‌రెడ్డి, ప్రతిష్టారావు, అనీష్‌రెడ్డి, తాహా, హర్షిత్, ఆర్ఐలు కిరణ్‌కుమార్, రామకృష్ణ, వేణు, ఐటీ కోరం, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, రఫీక్ ఖాన్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కేసులో శిక్ష పడేలా పనిచేయాలి

ప్రతి నేరస్తుడికి శిక్ష పడేలా కోర్టు డ్యూటీ అధికారులు విధులు నిర్వర్తించాలని ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. జిల్లా కేంద్రంలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసులతో సమీక్ష నిర్వహించారు. డీఎస్పీ రవీంద్రకుమార్, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులున్నారు.

బీర్‌పూర్ ఎంపీవో సస్పెన్షన్

సారంగాపూర్, అక్టోబర్ 26 : బీర్‌పూర్ ఎంపీవో రామకృష్ణరాజును సస్పెండ్ చేస్తూ కలెక్టర్ సత్యప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని ఈ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు రాగా, ఉన్న తాధికారులు జారీ చేసిన మెమోకు బదులివ్వకుండా, ఆదేశాలను పాటించక విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించారని, విచారణలో తేలడంతో ఎంపీవోను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

మిస్సింగ్ కేసు నమోదు

కోడిమ్యాల, అక్టోబర్ 26 : మండలంలోని శ్రీరాములపల్లిలో ఓ మహిళ తప్పిపోగా మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ అరిసె రాజు శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకా రం. శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన సుక్రీదేవి ఈ నెల 20 నుంచి ఇంటి నుంచి వెళ్లిపోయి కనబడడం లేదని కుటుంబ సభ్యులు గ్రామంలో వెతికినట్లు భర్త డొమి సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

బీటులో దినుసుల కొనుగోలు

జగిత్యాల టౌన్, అక్టోబర్ 26 : జగిత్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం మక్కలకు క్వింటాల్‌కు కనిష్ట ధర రూ. 1865, గరిష్ట ధర రూ. 2471 చొప్పున ధర పలికిందని మార్కెట్ కార్యదర్శి టీ రాజశేఖర్ తెలపారు. అదేవిధంగా ధాన్యం (జేఎస్ఆర్) రకంకు రూ. 2525 – 2550, ధాన్యం (1010) రకంకు రూ. 1885–1939 చొప్పున ధరలు లభించినట్లు వివరించారు.

రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం జెండా ఆవిష్కరణ

జగిత్యాల, అక్టోబర్ 26 : రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 (ఐన్‌టీయూసీ) యూనియన్ ఆవిర్భవించి 70 ఏండ్లు పూర్తయిన సందర్భంగా శనివారం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు రాంజీనాయక్ మాట్లాడుతూ కార్మికుల శ్రేయస్సుకు 327 యూనియన్ కృషిని మరువలేదన్నారు. ఇక ముందు కార్మికుల హక్కుల కోసం పోరాడుతూ, కార్మికుల చట్టాలను కాపాడుతామన్నారు. అలాగే ఆర్టిజన్లను ఎపీఎస్ఇబీ రూల్స్ వర్తింపజేయాలని, ఆన్‌మాన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. నాయకులు బాలు నాయక్, రవీందర్ రావు, సంధ్య, చంద్రకళ, ప్రమోద్, ప్రకాశ్, శంకర్, రాజమల్లు, రాజలింగం, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో ఒకరి ఆత్మహత్య

కోడిమ్యాల, అక్టోబర్ 26 : మండలంలోని బొల్లెం చెరువు గ్రామానికి చెందిన గుమ్మడిదారి రాజేశ్ (52) పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా, చికిత్స పొందుతూ మృతిచెందాడు. హెడ్‌కానిస్టేబుల్ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. బొల్లెం చెరువు గ్రామానికి చెందిన గుమ్మడిదారి రాజేశ్ కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. అప్పులు ఎక్కువ కావడంతో శుక్రవారం ఉదయం పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు జగిత్యాల ఏరియా దవాఖానకు తరలించారు. శనివారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య అనసూయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జిల్లా స్థాయి పాఠశాలల హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలు

జగిత్యాల రూరల్, అక్టోబర్ 26 : జిల్లా స్థాయి పాఠశాలల హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలను ఈ నెల 29న జిల్లా కేంద్రంలోని వివేకనంద మినిస్టేడియంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్14 బాలబాలికల హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఉదయం 9 గంటలకు ఎలిజబులిటి ఫాంతో రిపోర్ట్ చేయాలని జిల్లా క్రీడల కార్యదర్శి లక్ష్మిరామ్ నాయక్ పేర్కొన్నారు.

ముగ్గురిపై కేసు నమోదు

మల్యాల, అక్టోబర్ 26 : నూకపల్లి రెవెన్యూ గ్రామ శివారులోని వ్యవసాయ భూమి వద్ద గల బావి, భూమి విషయంలో రామన్నపేటకు చెందిన బంద ఆంజనేయులుకు అదే గ్రామానికి చెందిన మరో ముగ్గురి వ్యక్తుల మధ్య గొడవ జరిగిందన్నారు. ఈ క్రమంలోనే సదరు ముగ్గురు వ్యక్తులు ఆంజనేయులును కులం పేరుతో దూషించారని, మల్యాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేశ్‌కుమార్ తెలిపారు.

క్రమబద్ధీకరణ ప్లాట్ల పరిశీలన

సారంగాపూర్, అక్టోబర్ 26: మండలంలోని ఆయా గ్రామాల్లో ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ స్కీం కింద ప్లాట్లను క్రమమద్ధీకరణకు 23 మంది దరఖాస్తులు చేసుకున్నారు. శనివారం ఆయా గ్రామాల్లో అధికారులు ప్లాట్ల వద్దకు వెళ్లి ప్రభుత్వ భూమా, ఇరిగెషన్‌శాఖ సంబందించిందా, నిజమైన పట్టాదారుడిదేనా అని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఎంపీడీవో చౌడారపు గంగాధర్, ఆర్ఐ బాస్కర్‌రావు, ఈవో ఇరిగేషన్ అనిల్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మండల ప్రత్యేకాధికారిగా రవిప్రసాద్

కోరుట్ల రూరల్, అక్టోబర్ 26 : మండల ప్రత్యేకాధికారిగా జిల్లా అటవీ అధికారి రవిప్రసాద్ శనివారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ మేరకు ప్రత్యేకాధికారికి ఎంపీడీవో ఓదెల రామకృష్ణ, ఎంపీవో చక్రధర్ కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాన్ని అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

సేవాభారతి సేవలు అమోఘం

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

జగిత్యాల టౌన్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే

జగిత్యాల టౌన్, అక్టోబర్ 26 : ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ సేవాభారతి ద్వారా పేద, గ్రామీణ విద్యార్థులకు, మహిళల అభ్యున్నతి కోసం వాల్మీకి ఆవాసం సేవా భారతి జగిత్యాల శాఖ అందజేస్తున్న సేవలు అమోఘమని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ఆధ్వర్యంలో మూడో బ్యాచ్‌కు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం ముగిసిన సందర్భంగా కుట్టు శిక్షణ నేర్చుకున్న వారికి సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక పరిస్థితుల్లో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో మహిళలు ఆర్థికంగా, స్వయంశక్తితో ఎదగడానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాసం అధ్యక్షుడు జిడిగె పురుషోత్తం, రోటరీ క్లబ్ పూర్వ అసిస్టెంట్ గవర్నర్ సిరిసిల్ల శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ వొద్ది శ్రీలతా రామ్మోహన్‌రావు, అశోక్‌రావు, బెజ్జంకి సంపూర్ణాచారి, మహిపాల్‌రెడ్డి, స్రవంతి, కోటగిరి సంధ్యారాణి, స్వప్న, అమల, శిక్షణ కేంద్రం నిర్వాహకురాలు నక్క కవిత, సత్యం, మల్లేశం పాల్గొన్నారు.

సీఎం దృష్టికి తీసుకెళ్లి యావర్ రోడ్డు విస్తరణకు కృషి చేస్తా

జగిత్యాల, అక్టోబర్ 26 : సీఎం దృష్టికి తీసుకెళ్లి యావర్ రోడ్డు విస్తరణకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 4, 6, 20, 21 వార్డుల్లో టీయూఎఫ్ఐడీసీ నిధులు మంజూరు కాగా, పలు అభివృద్ధి పనులు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి, వైస్‌చైర్మన్ గోలి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్లు అనుమల్ల కృష్ణహరి, క్యాదాసు నవీన్, కొలగాని ప్రేమలతా సత్యం, అల్లె గంగాసాగర్, ఏఈ అనిల్, నాయ్య, శ్రీమంజరి, శరత్‌రావు, ప్రభాత్‌సింగ్ ఠాగూర్, రామకృష్ణ, ప్రవీణ్, మహేందర్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని వినతి

అంగన్‌వాడీ టీచర్లకు ఐదు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఎమ్మెల్యే డాక్ట ర్ సంజయ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు స్వప్న, రజిత, జ్యోతి పాల్గొన్నారు.

సమాజసేవలో మున్నూరు కాపులు ముందుండాలి

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సమావేశంలో పాల్గొన్న ఆది శ్రీనివాస్

జగిత్యాల, అక్టోబర్ 26 : మున్నూరు కాపులు సమాజసేవలో ముందుండాలని, దేశానికి అన్నం పెడతున్నది రైతులేనని ప్రభు త్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని భాగ్యరాజ్ ఫంక్షన్ హాల్ లో 36వ పటేల్స్ నెట్‌వర్క్ పెన్ బిజినెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ మున్నూరు కాపులు అని రంగాల్లో రాణించడానికి పటేల్స్(పెన్)నెట్‌వర్క్‌కు కృషి చేస్తున్నందుకు ఆ టీం సభ్యులను అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా నుంచే కాక వివిధ జిల్లాల నుంచి వచ్చిన మున్నూరు కాపు కులానికి చెందిన రాజకీయ, సామాజిక, వ్యవసాయ, వ్యాపార, ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, సీనియర్ సిటిజెన్లు 200 మందికిపైగా పాల్గొని వారి నైపుణ్యాలను, అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పీఎల్ఎన్ పటేల్, చెదలు సత్యనారాయణ, హరి అశోక్‌కుమార్, కృష్ణానందరెడ్డి, అంజయ్య, వెంకట్‌నారయణ, వెం టకేశ్వర్ రావు, రవి కుమార్, గంగారెడ్డి, డాక్టర్ రాజ్‌కుమార్, సురేశ్ పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

వెల్గటూర్,అక్టోబర్26 : డ్రగ్స్‌తో జీవితాలు రోడ్డున పడతాయని ఎండపెల్లి మండల విద్యాధికారి రాంచంద్రం అన్నారు. శనివారం ఎండపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా తయారు చేసిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. ఎవరైన డ్రగ్స్ తీసుకుంటున్నట్లు కనిపిస్తే వెంటనే 1908కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులున్నారు.

మల్లాపూర్ : సైకిల్ ర్యాలీలో పాల్గొన్న ఎస్ఐ కిరణ్‌కుమార్

ఇబ్రహీంపట్న : ర్యాలీ తీస్తున్న పోలీసులు, విద్యార్థులు, యువత

పోలీసుల సైకిల్ ర్యాలీ

మెట్‌పల్లి/ఇబ్రహీంపట్నం/మల్లాపూర్, అక్టోబర్ 26 : పోలీసు అమరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు.. మండల కేంద్రంలో స్థానిక ఎస్ఐ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ నుంచి సైకిల్ ర్యాలీని ప్రారంభించి, గ్రామంలోని పురవీధుల గుండా ర్యాలీగా వెళ్లారు. సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తిలో పోలీసులు సైకిల్ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా వేములకుర్తి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు, యువతతో కలిసి పోలీసులు ర్యాలీ తీశారు. యువత చెడుదారులు పట్టకుండా భవిష్యత్‌లో మంచి అవకాశాలు అం దిపుచ్చుకోవాలని ఎస్ఐ అనిల్ సూచించారు. హెడ్ కానిస్టేబుల్ అశోక్‌కుమార్, పీసీలు సాదునాయక్, సంతోష్, విద్యార్థులు, యువత పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలో పోలీసులు విద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీ తీశారు. పట్టణంలోని జాతీయ రహదారి, ప్రధాన రహదారుల మీదుగా ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్ఐ రాజు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED PLOTS

★Plots Required: WANTED PLOTS & ACRE'S OF LANDS: SHAMEERPET, VIDHARBA ALIYABAD, INDUS PARK, CELEBRITY HOMES MY SPACE, GAYATRI LAYOUT THUMKUNTA, ORIJITHA LAYOUT, SILENT WORLD, S.N.R. LAYOUT, THIMMAIAPALLY, BOLLARAM AND NEAR BY CONTACT: 9949922669
NTK-335008

WANTED

jobs Apply Now!

★Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

WANTED

★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 8008289703.
KNR-NT-98842

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్

మాట్లాడుతున్న మనోజ్ కుమార్

గొల్లపల్లి, అక్టోబర్ 26 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెట్టొద్దని సహకార సంఘాల జిల్లా అధ్యక్షుడు మనోజ్‌కుమార్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలోని సహకార సంఘ భవనంలో పాక్స్ ఆధ్వర్యంలో చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మనోజ్‌కుమార్ సమావేశమయ్యారు. మండలంలో సహకార సంఘం ఆధ్వర్యంలో 14 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు విషయంలో నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ నాగ సంకీర్త్, రామ్, గొల్లపల్లి సంఘం కార్యదర్శి రాంసుధాకర్ రావు, చెందోలి కార్యదర్శి ఎండీ ఆఫీజ్ పాక్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మల్యాల, అక్టోబర్ 26 : మండలంలోని నూకపల్లి, రాజారాం, పోతారం, మద్దుట్ల, గొర్రెగుండం, ఓగులాపూర్, గొల్లపల్లె గ్రామాల్లో ధాన్యంను కొనుగోలు కేంద్రాలను మల్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరీ–శ్రీనివాస్‌గౌడ్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ మునీందర్, ఐకేపీ ఏపీఎం రాజయ్య, సీసీ మనోజ్, సహకార సంఘాల చైర్మన్లు సాగర్‌రావు, బోయినిపల్లి మధుసుదన్‌రావు, స్థానిక నాయకులు రాంమ్మోహన్‌రావు, ఆనందరెడ్డి, ఆదిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ ముత్యా ల నరసింహారెడ్డి, సతీస్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, ఇమామ్, శనిగారపు తిరుపతి, వీరబత్తిని ప్రతాప్, వరున్‌రావు, భూమయ్య, అరున్‌రావు, శేఖర్ పాల్గొన్నారు.

స్టార్టర్లు, కెపాసిటర్లను అమర్చుకోవాలి

మేడిపల్లి, అక్టోబర్ 26 : పొలాల వద్ద స్టార్టర్లు, కెపాసిటర్ల నాణ్యతను రైతులు చూసుకోవాలని ఎన్‌పీడీసీఎల్ జగిత్యాల ఎస్ఈ సాలీయా నాయక్ సూచించారు. మండలంలోని కాచారం, భీమారం మండలం వెంకట్రావుపేటలో శనివారం పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లో ఓల్టేజీ సమస్య రాకుండా ప్రతి రైతు కెపాసిటర్లను అమర్చుకోవాలని తెలిపారు. విద్యుత్ సమస్యలుంటే అధికారులకు తెలిపాలన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి డీఈ గంగారాం, కోరుట్ల రూరల్ ఏడీఈ రఘుపతి, ఏఈలు అశోక్, అర్జున్, సబ్ ఇంజినీర్ హరిప్రసాద్, మాజీ సర్పంచ్ శ్రీపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో షాహిద్ అలీ

రైతులకు అవగాహన ..

మేడిపల్లి, అక్టోబర్ 26 : మండలంలోని కల్వకోటలో శనివారం పత్తి పంటలను పరిశీలించి, పత్తిలో రసం పీల్చు పురుగుల నివారణ చర్యలపై రైతులకు ఏవో షాహిద్ అలీ అవగాహన కల్పించారు. తోటలలో తామర పురుగు, తెల్లదోమ, పేనుబంక, పత్తి పంటను ఎక్కువగా ఆశించే అవకాశం ఉందన్నారు. మాజీ సర్పంచ్ ఆదె లక్ష్మీరాజం, రైతులు పాల్గొన్నారు.

ఫర్టిలైజన్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

వెల్గటూర్, అక్టోబర్ 26 : మండలంలోని వెల్గటూర్, చెగ్యాం, జగదేవ్‌పేట, గుల్లకోట గ్రామాల్లో శనివారం ఫర్టిలైజర్ దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి రాంచందర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్లు, బిల్లులు, ఈ పాస్ మిషన్లను పరిశీలించారు. డీలర్లు బిల్లులు లేకుండా విక్రయించరాదన్నారు.

ఫర్టిలైజర్ షాపుల తనిఖీ

జగిత్యాల టౌన్, అక్టోబర్ 26 : వెల్గటూర్ మండలంలో ఫర్టిలైజర్ ఇన్వెంటరీ వెరిఫికేషన్ సిస్టమ్‌లో భాగంగా శనివారం మండలంలోని ఐదు ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి, డీలర్లకు జిల్లా వ్యవసాయ అధికారి రాంచందర్ హెచ్చరికలు జారీ చేశారు. రాబోయే యాసంగి సీజన్‌లో డీర్లు పాటించాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా మండలంలో చేపడుతున్న డిజిటల్ క్రాప్ సర్వేను ఏఈవో ఫిరదౌస్‌తో కలిసి పర్యవేక్షించారు. యాప్ ఎలా పనిచేస్తుంది, నావిగేషన్, కెడస్ట్రియల్ మ్యాప్స్ వస్తున్నాయా, సర్వే నంబర్, సబ్ సర్వేనంబర్స్ చూపిస్తుందా, ఇతర సాంకేతిక అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేస్తున్న డీఏవో రాంచందర్

సరుకులు పంపిణీ చేస్తున్న వెంకటేశ్

నిత్యావసర సరుకుల పంపిణీ

సారంగాపూర్, అక్టోబర్ 26: భీర్‌పూర్ మండలంలోని తుంగూర్ గ్రామానికి చెందిన పొన్నమల్ల అన్నమ్మ తీవ్ర అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతుంది. గల్ఫ్ మిత్రుల ద్వారా విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన ఆడెపు వెంకటేశ్, సౌమ్య దంపతులు తమ వివాహ దినోత్సవం సందర్భంగా శనివారం నిరుపేద కుటుంబానికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఏటా నిరుపేద కుట